వల్లభాపూర్‌ను నార్సింగి మండలంలో కలపాలి

అసెంబ్లీలో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి

అసెంబ్లీలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

చేగుంట, మార్చి25 : నార్సింగి మండలంలోని భీంరావ్‌పల్లిని చేగుంట మండలంలో, చేగుంట మండలంలో ఉన్న వల్లభాపూర్‌ను నార్సింగి మండలంలో కలపాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి మంగళవారం అసెంబ్లీలో ప్రస్తావించారు. గతంలో ఉమ్మడి చేగుంట మండలంలో నార్సింగి గ్రామ పంచాయతీకి వల్లభాపూర్ గ్రామం అమ్లెట్‌గా ఉండేది. నార్సింగిలో కలుపుకొని ఉన్న వల్భాపూర్ ప్రస్తుతం గ్రామ పంచాయతీగా ఏర్పడింది. మండలాల పునర్విభజనలో భాగంగా నార్సింగి ప్రత్యేక మండలం ఏర్పాటు అయినప్పటికీ 12కిలోమీటర్ల దూరంలో ఉన్న చేగుంట మండలంలో ఉన్నది. చేగుంటకు రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న భీంరాపల్లి గ్రామం నార్సింగి మండలంలో కొనసాగడంతో ప్రజలకు,పాలనకు ఎన్నో రకాల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇట్టి విషయమై పలుమార్లు ఇరు గ్రామాల ప్రజలు మార్పు చేయాలని కలెక్టర్‌కు వినతి సమర్పించారు. టెక్నికల్ సమస్యలవల్ల మారడంలేదని రెండు గ్రామాల ప్రజలు దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. ప్రజలు పడుతున్న ఇబ్బందులను అసెంబ్లీలో ప్రస్తావించి సమస్యను పరిష్కారించే విధంగా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరడంతో భీంరావ్‌పల్లి, వల్లభాపూర్ గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులు అందజేత

చెక్కులు అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

పెద్దశంకరంపేట, మార్చి 25 : ఆపదలో ఆసరాగా సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులు నిలుస్తాయని నారాయణఖేడ్ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం పెద్దశంకరంపేటలో ఆయా గ్రామాలకు చెందిన ఇద్దరు లబ్ధిదారులకు సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులు అందజేశారు. మండలపరిధిలోని జూకల్ గ్రామానికి చెందిన పాపన్నపేట సంగయ్యకు రూ. 33వేలు, పేట పట్టణానికి చెందిన మహ్మద్ ఇస్మాయిల్‌కు మంజూరైన రూ.60వేల చెక్కును అందజేశారు. అనంతరం పట్టణంలోని నీలకంటి రాజు తల్లి భారతమ్మ మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. భూపాల్‌రెడ్డి కూతురు శ్రేయా రెడ్డి, మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, సురేశ్ గౌడ్, మాజీ ఎంపీటీసీలు దత్తు, రమేశ్, నాయకులు వెంకట్‌రెడ్డి, భూంరెడ్డి, నీలకంటి విఠల్ ఉన్నారు.

ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో స్వచ్ఛత ర్యాలీ

రెడ్డిపల్లిలో ర్యాలీ తీస్తున్న ఎన్ఎస్ఎస్ వలంటీర్లు

నర్సాపూర్, మార్చి 25 : మండల పరిధిలోని రెడ్డిపల్లిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ యూనిట్-1 వలంటీర్లు మంగళవారం స్వచ్ఛత నినాదంతో గ్రామంలో ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ప్లాస్టిక్ వల్ల కలిగే దుష్పలితాలు, గంజాయి వల్ల కలిగే హాని, పరిసరాల పరిశుభ్రతలపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రోగ్రాం అధికారి సురేశ్‌కుమార్, శ్రీనివాస్, అధ్యాపకులు, వలంటీర్లు పాల్గొన్నారు.

మహిళా రైతులకు సబ్సిడీపై యంత్ర పరికరాలు

రామాయంపేట, మార్చి 25 : ప్రభుత్వం మహిళా రైతులకు సబ్సిడీపై వ్యవసాయానికి సంబంధించిన వ్యవసాయ పరికరాలను అందజేయనున్నట్లు రామాయంపేట డివిజన్ వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు రాజ్‌నారాయణ అన్నారు. మంగళవారం రామాయంపేట వ్యవసాయ కార్యాలయం లో విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రీయ స్వయం వికాస యోజనలో భాగంగా మహిళలకు సబ్సిడీపై అందజేయనున్నట్లు తెలిపారు. మహిళా రైతులు తమ వ్యవసాయ పాస్‌బుక్, బ్యాంకు ఖాతా బుక్, ఆధార్ కార్డు జిరాక్సు కాపీలతో దరఖాస్తు చేయాలన్నారు. వివరాలకు రామాయంపేట వ్యవసాయ కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

వెల్దుర్తిలో..

వెల్దుర్తి, మార్చి 25 : మహిళా రైతులకు రాయితీపై వ్యవసాయ పనిముట్లను ప్రభుత్వం అందించనున్నదని వెల్దుర్తి మండల వ్యవసాయ అధికారిణి ఝాన్సీ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో బ్యాటరీ స్ప్రేయర్లు 3, పవర్ స్ప్రేయర్లు 4, రోటోవేటర్ 1, డిస్కుహారో 2, వపర్ టిల్లర్ 1 ఉన్నాయన్నారు. ఈ పనిముట్లపై ఎస్సీ, ఎస్టీ రైతులకు యాభై శాతం, ఓబీసీ రైతులకు 40 శాతం రాయితీపై అందించనున్నారు. పనిముట్లు అవసరం ఉన్న రైతులు మండల వ్యవసాయ విస్తరణ అధికారులకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తులకు చివరి తేదీ ఈ నెల 29 అని పేర్కొన్నారు.

పోలంపల్లిలో విదేశీయుల పర్యటన

పోలంపల్లిలో విదేశీయులతో గ్రామ మహిళా రైతులు

చేగుంట, మార్చి25: చేగుంట మండలం పోలంపల్లిలో మంగళవారం విదేశీయులు పర్యటించారు. సింజట కంపెనీ యాజమాన్యం మహిళా రైతులకు అందిస్తున్న ప్రోత్సాహం, వారి భద్రతకు తీసుకునే చర్యలపై బృందం సభ్యులు అడిగి తెలుసుకున్నారు. మహిళ రైతుల తరుపున ఆర్గనైజర్ చౌడం శ్రీనివాస్ పోలంపల్లికి బస్టాండ్ కావాలని కోరగా, సానుకులంగా స్పందించి బస్టాండ్ ఏర్పాటుకు కృషి చేస్తామని వారు హామీ ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో సింజంట మేనేజర్, రైతులు పాల్గొన్నారు.

బెట్టింగ్‌లకు పాల్పడితే కఠిన చర్యలు

మాట్లాడుతున్న ఎస్సై అహ్మద్

చేగుంట, మార్చి 25 : యువత బెట్టింగ్‌లకు పాల్పడుతే కఠిన చర్యలు తప్పవని నార్సింగి ఎస్సై అహ్మద్ మొయినొద్దీన్ పేర్కొన్నారు. మండలకేంద్రమైన నార్సింగిలో మంగళవారం ఎస్సై మాట్లాడారు. యువత జీవితాలు నాశనం చేసుకోవద్దని సూచించారు.

వైద్యసిబ్బంది అందుబాటులో ఉండాలి

శివ్వంపేట పీహెచ్‌సీని సందర్శించిన కలెక్టర్ రాహుల్‌రాజ్

రోగులతో మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్‌రాజ్

శివ్వంపేట, మార్చి 25 : వైద్యం కోసం వచ్చే రోగులకు ఎల్లవేళలా డాక్టర్లు అందుబాటులో ఉండాలని కలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన పీహెచ్‌సీ కేంద్రాన్ని కలెక్టర్ రాహుల్‌రాజ్ ఆకస్మికంగా సందర్శించారు. దవాఖానలోని ఓపీ రిజిస్ట్టర్, ప్రతినెల ప్రభుత్వ, ప్రైవేట్ దవాఖానల్లో అవుతున్న ప్రసవాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. గర్భిణులు ప్రభుత్వ దవాఖానలకు వచ్చేలా అవగాహన కల్పించాలని, వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. రోగులతో మాట్లాడుతూ వైద్యం ఎలా అందిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. మండల వైద్యాధికారిని డాక్టర్ సాయి సౌమ్య, వైద్య సిబ్బంది ఉన్నారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి

విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని కలెక్టర్ రాహుల్‌రాజ్ పాఠశాల సిబ్బందికి సూచించారు. గూడురులోని కేజీబీవీ పాఠశాలను సందర్శించి, స్టోర్ రూంలోని పప్పుదినుసులు, కూరగాయలు నాణ్యతను పరిశీలించారు. భోజనం విషయంలో నాణ్యత ప్రమాణాలను తప్పకుండా అనుసరించాలన్నారు. పదో తరగతి చదువుతున్న విద్యార్థినీల విద్యాసామర్థ్యాలను ప్రశ్నలు అడిగి జవాబులు రాబట్టారు హెచ్ఎం మంజుల, ఉపాధ్యాయులు ఉన్నారు.

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

ముప్పిరెడ్డిపల్లిలో నిర్వహించిన వైద్య శిబిరంలో పాల్గొన్న ఎంపీడీవో కృష్ణమూర్తి

మనోహరాబాద్, మార్చి 25 : స్వచ్ఛంద సంస్థల ద్వారా నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని రెడ్ క్రాస్ సొసైటీ, వీఎస్టీ పరిశ్రమ ప్రతినిధులు కోరారు. మనోహరాబాద్ మండలం ముప్పిరెడ్డిపల్లిలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, వీఎస్టీ పరిశ్రమ సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 300 మందికి పైగా ప్రజలకు వైద్య పరీక్షలు, రక్త పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. ఎంపీడీవో కృష్ణమూర్తి, రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం మాజీ ఉపాధ్యక్షుడు నత్తి మల్లేశ్ ముదిరాజ్, వీఎస్టీ పరిశ్రమ మేనేజర్ కిశోర్ కుమార్, కంపెనీ అసిస్టెంట్ సెక్యూరిటీ అధికారి గోపికృష్ణ, మెదక్ జిల్లా చైర్మన్ లయన్ ఏలేటి రాజశేఖర్‌రెడ్డి, రాష్ట్ర సభ్యుడు సింగం శ్రీనివాస్‌రావు, కార్యదర్శి సుభాష్ చంద్రబోస్, ఉపాధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, కోశాధికారి డీజీ శ్రీనివాస శర్మ, కమిటీ సభ్యులు మనోహరాబాద్ పీహెచ్‌సీ వైద్యులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

వెల్దుర్తి, మార్చి 25 : ప్రైవేటు ట్రావెల్ బస్సు డీకొట్టడంతో మహిళ మృతిచెందిన ఘటన మాసాయిపేట మండలంలోని స్టేషన్ మాసాయిపేట సీడ్ పరిశ్రమ సమీపంలో 44వ జాతీయ రహదారిపై మంగళవారం చోటు చేసుకుంది. చేగుంట పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండలం కొట్టాల గ్రామానికి చెందిన సాయవ్వ (45) స్టేషన్ మాసాయిపేట రైల్వే స్టేషన్‌కు వెళ్లడానికి రోడ్డును దాటుతుండగా నిజామాబాద్ వైపు నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న ఆరెంజ్ ట్రావెల్ బస్సు సాయవ్వను ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతిచెందిందన్నారు. స్థానికుల సమాచారం మేరకు మృతదేహాన్ని తూప్రాన్ ప్రభుత్వ దవాఖానకు తరలించినట్లు చేగుంట పోలీసులు తెలిపారు.

సాయం కోరితే డబ్బులు డ్రా చేసిన దుండగులు

మెదక్ అర్బన్, మార్చి25 : ఏటీఎంలో డబ్బులు తీసివ్వమని సాయం కోరితే ఇద్దరు దుండగులు డెబిట్ కార్డు మార్చేసి నగదు కాజేసిన ఘటన మంగళవారం జిల్లా కేంద్రంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఓ వ్యక్తి స్థానిక యూనియర్ బ్యాంక్ ఏటీఎంలో డబ్బులు డ్రా చేసేందుకు వచ్చాడు అక్కడ ఉన్న ఇద్దరు దుండగులు తాము తీసిస్తామని నమ్మించి ఏటీఎంలో కార్డు పెట్టారు. పిన్ నంబర్ అడిగి ఎంటర్ చేశారు. ఈ మిషన్‌లో క్యాష్ రావడంలేదని చెప్పి కార్డు మార్చి దానిని పోలిన ఇంకో కార్డు ఇచ్చి వెళ్లిపోయారు. అయితే కొద్దిసేపటి తర్వాత రూ. 25 వేలు డెబిట్ అయినట్లు కార్డుదారుడికి మెసేజ్ వచ్చింది. దీంతో ఇందుకు ముందు దుండగులు తన కార్డు మార్చి వేరేచోట క్యాష్ డ్రా చేసినట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆ చూకీ తెలిస్తే 87 12657913 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు.

భూ సమస్యలు ఉంటే తెలపాలి

నర్సాపూర్ రైతు వేదికలో మాట్లాడుతున్న ఆర్డీవో మహిపాల్

నర్సాపూర్,మార్చి 25 : శివంపేట్ మండలం చిన్నగొట్టిముక్కుల గ్రామస్తులతో ఆర్డీవో మహిపాల్ నర్సాపూర్‌లోని రైతువేదికలో మంగళవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంగారెడ్డి కెనాల్‌లో భూములు కోల్పోతున్న రైతులతో భూ సమస్యలు ఏమైనా ఉంటే తెలపాలని రైతులకు సూచించారు. శివంపేట్ తహసీల్దార్ కమలాద్రి, గిర్దావర్ కిషన్, రైతులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి

చిన్నశంకరంపేట, మార్చి25 : గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని డీపీవో యాదయ్య అధికారులకు సూచించారు. మంగళవారం మండల పరిధి రుద్రారం, చందంపేట, చిన్నశంకరంపేటలలోని పంచాయతీ కార్యాలయాన్ని తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఏవో ప్రదీప్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి పద్మ ఉన్నారు.

తనిఖీ చేస్తున్న జిల్లా వ్యవసాయధికారి

ఎరువుల షాపు తనిఖీ

కౌడిపల్లి, మార్చి25 : మండల కేంద్రమైన కౌడిపల్లిలోని ఎరువుల షాపులను మంగళవారం జిల్లా వ్యవసాయధికారి వినయ్, ఏడీఏ పుణ్యావతి తనిఖీ చేశారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరల ప్రకారమే ఎరువులు విక్రయించాలన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారి స్వప్న ఉన్నారు.

ఎంపీడీవో కార్యాలయాన్ని తనిఖీ చేసిన జడ్పీసీఈవో

రేగోడ్,మార్చి 25 : ఎంపీడీవో కార్యాలయాన్ని మంగళవారం జడ్పీసీఈవో ఎల్లయ్య తనిఖీ చేశారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో పలు రికార్డులను పరిశీలించారు. ఎంపీడీవో సీతారావమ్మ, అధికారి రమేశ్, సిబ్బంది ఉన్నారు.

రికార్డులను పరిశీలిస్తున్న జడ్పీసీఈవో

పెండింగ్ బిల్లులు చెల్లించాలి

రామాయంపేటలో మాట్లాడుతున్న మాజీ సర్పంచ్‌లు

రామాయంపేట, మార్చి 25 : గ్రామాలను అభివృద్ధి చేసిన సర్పంచ్‌లకు నిధులను కేటాయిస్తానని అసెంబ్లీలో హామీ ఇచ్చిన ఉప ముఖ్యమంత్రి మాటలు వట్టి వేనన్నారు. తమకు ఇంకా బిల్లులు ఇవ్వరా అని రామాయంపేట మండల బీఆర్ఎస్ మాజీ సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు భూమగారి నర్సాగౌడ్ విమర్శించారు. మంగళవారం రామాయంపేటలో మాట్లాడారు. అప్పులు చేసి గ్రామాలను అభివృద్ధి బాటన నడిపామని లక్షల రూపాయలను సొంతంగా ఖర్చుచేసి గ్రామాల్లో పోటాపోటీగా పనులు చేస్తే మాకిం త వరకు డబ్బులు ఇవ్వరా అని మండి పడ్డారు. ప్రభుత్వం ఇలాగే తమ మొండివైఖరిని ప్రదర్శిస్తే నిరసనలు తెలుపుతామని హెచ్చరించారు. బీఆర్ఎస్ మాజీ సర్పంచ్‌లు సుభాష్ రాథోడ్, ఉమామహేశ్వర్, ఇమ్మానియెల్, స్వామి, మల్లేశం ఉన్నారు.

డంపింగ్‌యార్డును రద్దు చేయాలి

నర్సాపూర్‌లో రిలేనిరాహారదీక్ష చేస్తున్న 7వ వార్డు ప్రజలు

నర్సాపూర్, మార్చి 25 : డంపింగ్‌యార్డును రద్దు చేసేవరకు ఊరుకునేదే లేదని జేఏసీ సభ్యులు హెచ్చరించారు. సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం ప్యారానగర్‌లో ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న జీహెచ్ఎంసీ డంపింగ్‌యార్డుకు వ్యతిరేకంగా నర్సాపూర్‌లో జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలేనిరాహారదీక్ష మంగళవారం నాటికి 36వ రోజుకు చేరుకున్నది. ఈ దీక్షలో నర్సాపూర్ మున్సిపల్ 7వ వార్డుకు చెందిన ప్రజలు పాల్గొన్నారు. జేఏసీ నాయకులు శ్రీనివాస్‌యాదవ్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం కలకలం

రామాయంపేట, మార్చి 25 : అర్ధరాత్రి రేషన్ బియ్యం డీసీఎం వాహనంలో నుంచి ఆరు బస్తాలు పడిపోయిన సంఘటన రామాయంపేట పట్టణంలో కలకలం రేపుతుంది. మంగళవారం తెల్లవారుజామున గుర్తుతెలియని వ్యక్తులు డీసీఎం వాహనంలో రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్నారు. డీసీఎం వాహనం రామాయంపేట పట్టణానికి చేరుకోగానే ప్రధాన రహదారిలో బియ్యం బస్తాలు ఆరు వరకు సుమారు. రెండున్నర క్వింటాళ్ల బియ్యం సంచులు పడిపోయాయి. అప్పటికే స్థానికులు అక్కడికి చేరుకోవడంతో డీసీఎం డ్రైవర్ డీసీఎంను తీసుకొని పరారయ్యాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఎస్సై బాలరాజు ఘనటాస్థలికి చేరుకుని అక్రమంగా పడిపోయిన బియ్యం బస్తాలను స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించి విచారణ జరుపుతున్నారు. విచారణ అనంతరం పూర్తి వివరాలు వెల్లడిస్తానని ఎస్సై బాలరాజు తెలిపారు.

వెల్దుర్తి-మెదక్ రోడ్డు నిర్మించాలని పాదయాత్ర

వెల్దుర్తి నుంచి మెదక్‌కు పాదయాత్రగా వెళ్తున్న సీపీఎం నాయకులు

వెల్దుర్తి, మార్చి 25 : వెల్దుర్తి నుంచి మెదక్‌కు రెండు వరుసల రోడ్డు నిర్మించాలని కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో మంగళవారం వెల్దుర్తి నుంచి మెదక్‌కు పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి గౌరీ మాట్లాడుతూ పాఠశాలలు, కాలేజీలతో పాటు ఉద్యోగులు, మెదక్ వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వం స్పందించి వెల్దుర్తి-మెదక్ రోడ్డును రెండు వరుసల రోడ్డుగా నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ పాదయాత్రలో జిల్లా కార్యదర్శి నర్సమ్మ, శివ్వంపేట, నర్సాపూర్ మండలాల కార్యదర్శులు మహేందర్‌రెడ్డి, నాగరాజు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య పరిరక్షణ యువత బాధ్యత

రాష్ట్రస్థాయికి ఎంపికైన వారితో ప్రొఫెసర్లు

మెదక్ మున్సిపాలిటీ, మార్చి 25 : ప్రజాస్వామ్య పరిరక్షణ యువత బాధ్యత అని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ హుస్సేన్ అన్నారు. రెండు రోజులుగా మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరుగుతున్న వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ ముగింపు సమావేశం మంగళవారంతో ముగిసింది. మెదక్, సంగారెడ్డి, కామారెడ్డి జిల్లాలకు చెందిన 150 మంది విద్యార్థిని విద్యార్థులు ఉత్సహంగా పాల్గొన్నారు. ఈ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన 10 మంది విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పేర్కొన్నారు.

రైతువేదికలో 'రైతునేస్తం'

నర్సాపూర్, మార్చి 25 : నర్సాపూర్ పట్టణంలోని రైతువేదికలో మంగళవారం రైతునేస్తం (వీడియో కాన్ఫరెన్స్) నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేంద్రనగర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్త డాక్టర్ ఆర్‌టీవీ బాలాజీ నాయక్ వేసవిలో పశుగ్రాసంపై అవగాహన కల్పించారు. రైతులు పాల్గొని తమ సందేహాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా వ్యవసాయాధికారి విన్సెంట్ వినయ్ కుమార్, ఏవోలు దీపిక, రాజశేఖర్, ఏఈవోలు చంద్రవేణి, రవి వర్మ, నిరోష, దుర్గాప్రసాద్, తేజస్విని పాల్గొన్నారు.

అక్రమ ఇసుక డంపులు సీజ్

రామాయంపేట, మార్చి 25 : ఎలాంటి అనుమతి లేకుండా నడుస్తున్న మూడు ఇసుక డంపులను స్వాధీన పర్చుకున్నట్లు జిల్లా మైనింగ్ అధికారి ఆర్ఐ.లక్ష్మీనారాయణ, అసిస్టెంట్ జియాలజిస్టు మధుకుమార్, రామాయంపేట ఆర్ఐ గౌస్ తెలిపారు. మంగళవారం రామాయంపేటకు విచ్చేసిన మైనింగ్ అధికారులు పట్టణంలోని కామారెడ్డిలో అక్రమంగా ఎలాంటి అనుమతి లేకుండా కొన్ని రోజులుగా అధిక ధరలకు విక్రయిస్తూ అమ్మకాలు జరుపుతున్న మూడు ఇసుక డంపులను మైనింగ్ అధికారులు పట్టుకుని సీజ్ చేశారు. అనంతరం ఇసుకను టిప్పర్ల ద్వారా రెవెన్యు కార్యాలయానికి తరలించారు. జిల్లా మైనింగ్ అధికారి లక్ష్మీనారాయణ విలేకరులతో మాట్లాడారు. ఇలాంటి విక్రయాలు మళ్లీ జరిగితే జరిమానాలతో పాటు కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

నవోదయకు ముగ్గురు ఎంపిక

మెదక్ మున్సిపాలిటీ, మార్చి 25 : జవహర్ నవోదయ పాఠశాలకు మెదక్ పట్టణానికి చెందిన ముగ్గురు విద్యార్థులు ఎంపికైనట్లు నవోదయ కోచింగ్ సెంటర్ కరస్పాండెంట్ జీవన్‌చారి మంగళవారం తెలిపారు. జనవరి 18న జరిగిన 6వ తరగతి ప్రవేశ పరీక్షలో ర్యాంకులు సాధించి వర్గల్ నవోదయకు శ్రీవిధిష్, సాత్విక, సహస్ర ఎంపికైనట్లు పేర్కొన్నారు.

సైబర్ క్రైమ్,డిజిటల్ బ్యాంకింగ్‌పై అవగాహన

నిజాంపేట, మార్చి 25 : మండలంలోని నగరంలో వీడ్స్ ఆర్థిక అక్షరాస్యత కేంద్రం హవేళీఘన్‌పూర్ అధ్వర్యంలో సైబర్ క్రైం, డిజిటల్ బ్యాంకింగ్‌పై ఉపాధి కూలీలకు అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఆరిఫ్ హుస్సేన్, ఉపాధి హామీ కూలీలు ఉన్నారు.

గోమారంలో తైబజార్ వేలం

శివ్వంపేట, మార్చి 25 : శివ్వంపేట మండలం గోమారంలో నిర్వహించే వారాంతపు సంత 2025-2026 సంవత్సరానికి మంగళవారం గోమారంలో ఎంపీడీవో నాగేశ్వర్‌గుప్తా ఆధ్వర్యంలో తైబజార్ వేలం నిర్వహించారు. గ్రామానికి చెందిన దొంతి చందర్‌గౌడ్ రూ. లక్షా28వేలకు తైబజార్ వేలం దక్కించుకున్నారు. ఈ కార్య క్రమంలో ఎంపీవో తిరుపతిరెడ్డి, కార్యదర్శి కృష్ణ, గ్రామస్తులు ఉన్నారు.

కొలతల ప్రకారం పనులు చేయాలి

చిలిపిచెడ్, మార్చి 25 : మండంలోని ఉపాధి హామీ పథకంలో పని చేసే కూలీలకు టీఏలు చెప్పిన ప్రకారం పనులు చేస్తే కూలీలకు గిట్టుబాటు ఉంటుందని ఎంపీడీవో ఆనంద్ సూచించారు. మంగళవారం మండలంలోని రాందాస్ గూడలో నర్సరీలో మొక్కలు, చండూర్ గ్రామంలో ఉపాధి హామీ పనులను ఆయన పరిశీలించారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ గిట్టుబాటు కూలీ రావాలంటే కచ్చితంగా అధికారులు చెప్పిన ప్రకారం పనులు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఈసీ భగవాన్ రెడ్డి,గ్రామ కార్యదర్శి జితేందర్, టీఏ సురేశ్, ఉపాధి హామీ కూలీలు ఉన్నారు.

దాడి చేసిన వారిపై కేసులు

శివ్వంపేట, మార్చి 25 : భూమి తమదని పలువురు అక్రమంగా దాడిచేసిన వారిపై కేసులు నమోదు చేశామని ఎస్సై మధుకర్‌రెడ్డి తెలిపారు. మండలంలోని తాళ్లపల్లి తండాకు చెందిన గుగ్లోత్ గోవింద్, ధనావత్ కెశ్యా, కల్లూరి వెంకటేశం ముగ్గురు కలిసి ఆరు నెలల కింద గుమ్మడిదల మండలం దాచారం గ్రామానికి చెందిన రామారం ఆంజనేయులు వద్ద శివ్వంపేట శివారులోని భూమిని కొనుగోలు చేశారు. ఆ భూమిలో మంగళవారం అధికారులతో సర్వే చేసిన తర్వాత పక్కపొలం వారు తొమ్మిది మంది వ్యక్తులు ఈ భూమి మాది అని, ఎందుకు సర్వే చేయించారని బూతు మాటలు తిట్టి దాడిచేశారు. గుగ్లోత్ గోవింద్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
TOURS & TRAVELS
★16/04/25 అయోధ్య, కాశీ, నేపాల్, ముక్తినాథ్ యాత్ర & 09/05/25 సరస్వతీ పుష్కరాలు, చార్‌ధామ్ యాత్ర. రై+బ+భో+వ. భాగ్యలక్ష్మి టూర్స్. Ph: 9397617094.
NT-1899
గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న, లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

పాపన్నపేట: రాస్తారోకో చేస్తున్న ఆశవర్కర్లు

వెల్దుర్తిలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న సీఐటీయు నాయకులు

హైదరాబాద్ ధర్నాకు వెళ్తున్న ఆశవర్కర్లపై మంగళ వారం పోలీసులు దాడులు చేయడం, అమానుషంగా అరెస్టు చేయడం హేయమైన చర్య అని అన్నారు. డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరుతూ జిల్లాలో ఆశ వర్కర్లు ధర్నాలు చేశారు.

-మెదక్ జిల్లా నెట్‌వర్క్, మార్చి25

ధర్నాలు.. రాస్తారోకో

శివ్వంపేటలో కండ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలుపుతున్న ఆశాలు

చిన్నశంకరంపేట పోలీసుల అదుపులో వీవోఏలు

పాపన్నపేటపేటలో..

నిజాంపేటలో వీవోఏలను ముందస్తు అరెస్టు చేసిన పోలీసులు

వీవోఏల ముందస్తు అరెస్టు

అసెంబ్లీ ముట్టడికి బయలుదేరుతున్న జిల్లాకు చెందిన వీవోఏలను పోలీసులు మంగళ వారం ముందస్తు అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ప్రభుత్వం ముందస్తు అరెస్టు చేయడం స